---

నీ పిలుపే ప్రేమ గీతం నీ పలుకే ప్రేమ వేదం ఆశలే బాసలై కలలుగనే పసి మనసులై

కవితలు పాడీ..కవ్వించనీ.. కవ్వించనీ.. కవ్వించనీ..

కళ్ళూ కళ్ళూ మూసుకున్న హృదయంతో మాటాడునమ్మా ప్రేమా

నిద్దుర చెదిరిపోయేనమ్మా నేస్తం కోసం వెతికేనమ్మా ప్రేమా

అడించి పాడించి అనురాగం కురిపించి అలరించేదే ప్రేమా

రమ్మంటే పొమ్మంటూ పొమ్మంటే రమ్మంటూ కవ్వించేదే ప్రేమా

ప్రేమలకు హద్దులేదులే దాన్ని ఎవ్వరైనా ఆపలేరులే

నీ పిలుపే ప్రేమ గీతం..

జాతి లేదు మతమూ లేదు కట్నాలేవీ కోరుకోదు ప్రేమా

ఆది లేదు అంతం లేదు లోకం అంతా తానై ఉండును ప్రేమా

ఊరేదో పేరేదో కన్నోళ్ళా ఊసేదో అడగదు నిన్ను ప్రేమా

నాలోన నీవుండి నీలోనా నేనుండి జీవించేదే ప్రేమా

జాతకాలు చూడబోదులే ఎన్ని జన్మలైన వీడిపోదులే || నీ పిలుపే ||

www.telugulyrics.org



Contributed By: Sreenu Medapati